నేటి దినపత్రిక
సూర్య అన్నమయ్య
www.suryaa.com
గురువారం | 24 ఏప్రిల్ 2025
పేజీలు 8







## హుండీతో బ్యాంకులకు గండి,,,

- హుండీ పేరుతో కోట్లాది రూపాయల చలామణి సొమ్ము చలామణి,,
- ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆర్థిక లావాదేవీలు
- రాజంపేటలో జోరుగా అనధికార లావాదేవీలు,,,
- ఇతర దేశాల నుండి హుండి హవాల రూపంలో కోట్లు వెనకేసుకుంటున్న వైనం
- అధికారులు దృష్టి సారించాలంటున్న పలువురు ,,,

**రాజంపేట, మేజర్ న్యూస్:** హుండీ వ్యాపారంతో బ్యాంకులకు గండి కొడతూ, విదేశాల నుండి అనధికార లావాదేవీలకు రాజంపేట కేంద్రంగా మారింది. రోజు కోట్ల రూపాయల్లో లావాదేవీలు జరుగుతు న్నాయంటే మరి ఈ లావాదేవీలు చేస్తున్నవారు ఎంత సంపాదిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. రాజంపేట, మన్నూరు, మార్కెట్, ప్రధాన తపాలా కార్యాలయం,బైపాస్, ఎస్.బీ.ఐ ఏటీఎం ఈ ప్రాంతాలలో హుండీ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా చలామణి చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తూ కోటీశ్వరులుగా మారిపోతున్నారు. రాజకీయ పార్టీల అండ దండలు చూసుకుని ఇక నాకెవ్వరు సరి రారు అంటూ ఇటు రాష్ట్రానికి ట్యాక్స్ రూపంలో రావల్సిన డబ్బులకు గండి కొడుతూ రాష్ట్రంకు ట్యాక్స్ రూపంలోవచ్చే ధనము ప్రజలకు

మిగతా 2లో


# అనకొండలను అరికట్టే వారే లేరా!

**అక్రమ తవ్వకాలకు సహకరిస్తున్నది ఎవరు,,,**

-అర్ధరాత్రి విచ్చలవిడిగా రెచ్చిపోతున్న మట్టి మాఫియా,,,

-ఫిర్యాదులు చేసినా పట్టించుకోరా?

**మరి సామాన్యులకు ఇదే వెసులుబాటు కల్పిస్తారా,,,**



గతంలో సినిమాలలో అనకొండలను చూసే ఉంటాం, అమాంతం మనుషులను కూడా మింగేసి పిప్పిచేసి చంపేయడం చూసి అందరం భయపడేవాళ్ళం. మరి సినిమాలలో అనకొండలను చూసి భయపడే ప్రజలు మరి కొండలనే మింగేస్తున్న ఈ అనకొండలను చూస్తే మాత్రం ఏమైపోతారో అని అనిపించేలా రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా కొండలను పిండ చేసి కోట్లకు పడగలు ఎత్తుతున్నారు.

2లో

## అద్భుత ఆలయం నిర్మించడం మహాభాగ్యం,,,

-భాకరాపేటలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భవానీ శంకర స్వామి పునః ప్రతిష్ఠ,,,

-ముఖ్య అతిథిగా హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు,,,

-ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు,,,

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** గ్రామస్తులంతా కలిసి అద్భుత ఆలయాన్ని నిర్మించడం మహాభాగ్యమని, శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని,ఆయన పునః ప్రతిష్ఠ కు తాను హాజరవ్వడం పూర్వ జన్మ సుకృతమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం భాకరాపేటలో

మిగతా 2లో



## భక్తి మార్గం ప్రతి ఒక్కరిని కాపాడుతుంది

**మహాలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన చమర్తి**





**రాజంపేట,మేజర్ న్యూస్:** కలియుగ దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి రాజంపేట ప్రజలపై మెండుగా ఉండాలని, భక్తిభావం ప్రతిఒక్కరిని కాపాడు తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం మన్నూరు లో ఏనుగు గుంట శ్రీగోదా మహాలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ మన్నూరులో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందని, అందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, రాజంపేట నియోజకవర్గంలో చేపట్టే మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం

మిగతా 2లో



## భక్తి మార్గం ప్రతి ఒక్కరిని కాపాడుతుంది

**(మొదటి పేజీ తరువాయి)**సాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ మండల అధ్యక్షుకు బాపనయ్య నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, దొంతం శివ, కౌన్సిలర్ లు పసుపులేటి సుధాకర్, మనుబోలు వెంకటసుబ్బయ్య, రాజేష్, కొల్లి రెడ్డయ్య నాయుడు, ఇడిమడకల కుమార్, రాము యాదవ్, పరశురాం, పాండురాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుభి




**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పీలేరులోని శ్రీ చైతన్య పాఠశాలపీలేరు కనీవినీ ఎరుగని అపురూప విజయం సాధించి విజయ దుందుభి మోగించారు. 600గాను 593 మార్కులు షాహిస్త, బి రూపేశ్వర్ రాజు సాధించారు. అపురూపమైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ సుమన్ గౌడ్ అభినందించారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత కష్టపడి, మరిన్ని ఉన్నత ఫలితాలు సాధిస్తామని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఉన్నత ఫలితాల సాధనలో కష్టపడిన విద్యార్థులను, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## హుండీతో బ్యాంకులకు గండి,,,

**(మొదటి పేజీ తరువాయి)**అవసరాలకు వాడాల్సిన డబ్బులు బ్లాక్ మనీ ని హుండీ రూపంలో గండి కొడుతూ ఫోన్ పే , ఆన్లైన్, నెట్ బ్యాంకింగ్, గూగుల్ పే, ద్వారా ఎవరికి ఎటువంటి అనుమానం రాకుండా సులువైన మార్గాన్ని ఎంచుకొని కోట్లాది రూపాయలు చేతులు మారుస్తూ బలాదూరుగా అనుచరులను వెంటపెట్టుకొని రాజంపేట నియోజకవర్గం లోని ఆరు మండలాలలో విచ్చలివిడిగా బ్లాక్ మనీ హుండీ డబ్బులను చాలామందికి చెర వేస్తున్నాడని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు. అలాగే ఈ మధ్యకాలంలో హవాలా డబ్బులకు పాల్పడుతూ ఉస్మాన్ నగర్ కు చెందిన ఓ వ్యక్తి సుమారు మూడు కోట్ల రూపాయలు తీసుకొని జంపు జలాని ఆయన విషయం తెలిసిందే. ఇదేవిధంగా తొందరలో పేద ప్రజల సొమ్ము స్వాహా చేసే ప్రయత్నంలో పై తెలిపిన కొందరు వ్యక్తులు రెడీగా ఉన్నారని స్థానికులు తెలియజేస్తున్నారు. హవాలా డబ్బులు చలామణి చేస్తున్న వ్యక్తుల పై గతంలో ఎన్నోసార్లు వార్తలు ప్రచురించబడ్డ కూడా సంబంధిత అధికారులు ఇంతవరకు వాళ్ల మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తొందరగా స్పందించి తగు చర్యలు తీసుకుంటే సామాన్య ప్రజల సొమ్మును కాపాడవచ్చు అని పలువురు తెలియజేస్తున్నారు. హవాలా వ్యాపారం చేసే వ్యక్తులు తమ ప్రయోజనాల కోసం ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీకి చెందిన వ్యక్తులుగా చెప్పుకుంటూ చలామణి అవుతున్నారనీ, అందుకే వారిపై ఈగ వాలకుండా చూస్తున్నారని, ఇలాంటి వ్యక్తులు పార్టీ పేరు అడ్డు పెట్టుకొని అడ్డగోలుగా అనధికార పనులు చేస్తున్నారనీ, కావున అనధికారకంగా హుండీ రూపంలో హవాల డబ్బులు చేస్తున్న వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని, రాజంపేటలో ఇలాంటి వ్యవహారాలు నడుపుతున్న విషయాలపై విచారించి చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడవచ్చని, బ్యాంకులకు పడే గండిని పూడ్చ వచ్చని పలువురు తెలియజేస్తున్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడి పిరికి చర్య

**సుండుపల్లె మేజర్ న్యూస్:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు మంగళ వారం రోజు చేసిన మారణ హెూమం ప్రతీ ఒక్కరి హృదయాన్ని కదిలిస్తోంది. ముఖ్యంగా మృతులు, బాధితులను చూసి దేశవ్యాప్తంగా ఉన్న గుండెలన్నీ శోకిస్తున్నాయి. కూటమి నాయకులు ఆధ్వర్యంలో సుండుపల్లి మండలంలో బుధవారం సాయంత్రం ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి కలగాలని వారు మౌనం పాటించారు. క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని వారు భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట భాజపా అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి. జనసేన వీర మహిళ రెడ్డి రాణి. రాజా. జగిలి ఓబులేసు. రెడ్డయ్య రాజు. బిజెపి మండల అధ్యక్షుడు రమణ గౌడ్. సుబ్బరామ. అంజి. ప్రసాద్. నాగేశ్వర. సురేష్. తదితరులు పాల్గొన్నారు.





## అద్భుత ఆలయం నిర్మించడం మహాభాగ్యం,,,

**(మొదటి పేజీ తరువాయి)**శ్రీశ్రీశ్రీ భవాని శంకర స్వామి పునః ప్రతిష్ఠ కు చమర్తి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేదమంత్రాలతో అర్చకులు ఆయనను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాకరాపేటలో ప్రజల భాగస్వామ్యంతో పరమశివుని ఆలయం నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందని, అందులో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ శివుని ఆశీస్సులతో భాకరాపేట ప్రజలతోపాటు, అందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి కుటుంబాలు సంతోషంతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, పల్లపో తుల వెంకట



రమణ,సామర్ల సిద్దయ్య ,చలమయ్య యాదవ్, లక్ష్మీనారాయణ నాయుడు, గాలి సుబ్బయ్య, కాడే రమణ, శ్రీనివాసులు, వెంకటరామయ్య, రామయ్య, కాడే నరేంద్ర భూపతి నాయుడు,కాడే రెడ్డయ్య నాయుడు,వంకర సుబ్బయ్య , కాడే సుబ్బయ్య,చల్లా పుల్లయ్య, నరేంద్ర, గన్నే నరసయ్య నాయుడు, శివ నారాయణ చౌదరి, టిడిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## అనకొండలను అరికట్టే వారే లేరా?

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ ప్రస్తుతం త్వరగా కోటీశ్వరులు కావాలంటే మాత్రం ఇసుక, మట్టి, మద్యం వ్యాపారాలే ఆధారమని చాలామంది నాయకులు ఇదే దారి పట్టారు. అయితే కొందరు నిబంధన మేర వ్యవహరిస్తూ అనుమతులతో ఈ వ్యాపారాలు చేస్తుంటే, మరి కొందరు మాత్రం చీకటి పడితే చాలు కొండలు, గుట్టలు, వాగులు,వంకలు అనే తేడా లేకుండా దొరికిన కాడికి మట్టి, మరం, ఇసుక అనే తేడా లేకుండా అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముద్దుగా చాలామంది ఈ వ్యవహారాలను మాఫియా అంటూ పిలుచుకుంటున్నారు. మరి ఏ మాఫియానైనా అరికట్టాల్సిన అధికారులు మాత్రం ఎందుకనో వీరిపై చర్యలు తీసుకునేందుకు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మరి ఆ లోగోట్టు పెరిమాళ్ళకే ఎరుక అని , సామాన్యులకు కూడా ఇలాంటి వెసులుబాటు కల్పించాలని పలువురు కోరుతున్నారు. ఇంతకీ ఇంత వెసులుబాటు ఉన్న మండలం ఏది అనుకుంటున్నారా అదేనండి జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న టి. సుండుపల్లి మండలం.

**రాత్రి అయితే చాలు తోలుడే తోలుడు,,**

టి.సుండుపల్లి మండలం జి రెడ్డివారిపల్లి నేలవాండ్లపల్లి దగ్గర ఉండే సుంకినాల కణం దగ్గర రాత్రి అయితే చాలు తోలుడే తోలుడని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. సామాన్యులకు మాత్రం సవాలక్ష నిబంధనలు చెప్పే అధికారులు ఇక్కడ మాత్రం విచ్చలవిడిగా మట్టి అక్రమ రవాణా చేస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. జి.రెడ్డివారిపల్లి నేలవాండ్లపల్లి దగ్గర ఉండే సుంకినాల కణం దగ్గర విచ్చలవిడిగా జెసిబి సహాయంతో ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలించుకొని పోతున్న,వాగులు వంకలు సైతం వదలకుండా మట్టి మాఫియా రెచ్చిపోతున్న, అనుమతులు లేకున్నా,మాకు అధికారులు పరిమిషన్ ఇచ్చారంటూ చెబుతూ మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ప్రజలు కోడైకూస్తున్నారు.



**పట్టించుకోని మండల అధికారులు**

రాత్రి వేళల్లో ఇష్టారాజ్యంగా మట్టి మాఫియా జోరు కొనసాగుతుందని అధికారులకు సమాచారం ఇస్తున్న పాపం రాత్రి కాబట్టి కనపడధో లేక రాత్రి వేళలో అక్కడికి వెళ్లడం ఇష్టం లేదో లేక ఎవరైనా ఒత్తిడి చేస్తున్నారో, లేక మట్టి మాఫియా తో సంబంధిత అధికారులు కుమ్మక్కయ్యారో తెలియదు కానీ ఫిర్యాదులు చేసి చేసి ఫిర్యాదుదారులు అలసిపోతున్నారు కానీ అధికారులు మాత్రం అక్రమ రవాణా అడ్డుకట్ట వేయలేకపోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సామాన్యులు కానీ ఎక్కడైనా ఇలాంటి పనులు చేస్తే మాత్రం వెంటనే వాలిపోయి ఎక్కడ లేని నిబంధనలను చూపించి వారికి ప్రత్యక్ష నరకం చూపిస్తారు. మరి సార్లు సామాన్యుల కోరలు ఇతరులకు ఇంకొకరు ఉండకూడదు కదా అందుకే నిబంధనల మేర వ్యవహరించి వెంటనే అక్రమ రవాణాలను తవ్వకాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు. మొత్తానికి జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న టి.సుండుపల్లిలో అక్రమ రవాణాలను అడ్డుకోవాలని పలువురు వేడుకుంటున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ భవాని శంకర విగ్ర ప్రతిష్ట

**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ బాకరాపేట గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ భవాని శంకర్ ఆలయంలో నూతన విగ్రహా ప్రతిష్ట బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది బుధవారం ఉదయం ప్రాత :కాల పూజలు, గర్ధ పూజ, యంత్ర ప్రతిష్ట, ధ్వజస్తంభం ప్రతిష్ట, అనంతరం శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి వారు వచ్చిన భక్తులకు స్వాముల వారి విశిష్టత గురించి వివరించడం జరిగింది అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి హర హర మహాదేవ శంభో శంకర అంటూ దర్శించుకున్నారు వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు పలువురు ప్రముఖులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.





## మదనపల్లె పురపాలక సంఘము

ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం.1394/E1/2025 తేది: 23.04.2025

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ. నెం | నిధులు | టెండర్ ఐ.డి.లు | పని అంచనాల మొత్తము |
|---|---|---|---|
| 1 | పురపాలక సాధారణ నిధులు | 802052 | రూ. 4.20 లక్షలు |
| 2 | | 803274,803319,803328,803478, 803491,803572,803579,803596, 803663,803957,803990,804012 | రూ. 32.21 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e Procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

**వరుస నెం. 1**

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 21.04.2025 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 29.04.2025 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 29.04.2025 : 11.15 AM

**వరుస నెం. 2**

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 23.04.2025 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 09.05.2025 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 09.05.2025 : 11.15 AM

షరతులు : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము.

# అద్భుత ప్రతిభ కనబరిచిన చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

### పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులు సాధించిన ఆ పాఠశాల విద్యార్థిని



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రైవేటు పాఠశాల లకు దీటుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం జరుగుతున్నదని నేడు వచ్చిన పదో తరగతి పరీక్ష ఫలితాలు నిరూపించాయి ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా 579 మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి త్రివేణి ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణులుకావడంజరిగిందివిద్యార్థినికిపాఠశాల ఉపాధ్యా యులు ప్రధానోపాధ్యా యులు శుభాకాంక్షలు తెలియ జేస్తూ ప్రధానోపాధ్యా యులు ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేసే ప్రతి ఉపాధ్యా యుడు కష్టపడి పని చేశాడని అందరి సహకారంతోనే ఇంతటి ఘన విజయం సాధించామని ఆయన తెలియజేశారు చిట్వేలి మండల ప్రజలకు ప్రభుత్వ పాఠశాల అద్భుతమైన అవకాశామని అత్యున్నతమైన విద్యా ప్రమాణాలతో విద్యాభ్యాసం గావించడం జరుగు తుందని చిట్వేలు ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరడం జరిగింది విద్యార్థులకు తొందరగా సిలబస్ పూర్తి చేయడమే కాకుండా ప్రభుత్వం రూపొం దించిన యాక్షన్ ప్లాన్ ప్రకారము స్టడీవర్లు నిర్వహించి ప్రతిరోజు పరీక్ష నిర్వహించి తర్వాత రోజు ఆ పేపర్లను కరెక్షన్ చేసి లోపాలను విద్యార్థులకు తెలియజేస్తూ చాలా జాగ్రత్తగా విద్యార్థులను గమనించి ఉపాధ్యాయులు కూడా బాగా కష్టపడ్డారని అందుకు నిదర్శనమే ఈ ఫలితాలని ఆయన అన్నారువిద్యార్థిని త్రివేణి మాట్లాడుతూ పాఠశాలలో అద్భుతమైన విద్యా బోధన గావించగల సామర్థ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని మనం కష్టపడి వారి అడుగుజాడల్లో వారు చెప్పిన విధంగా నడుచుకుంటే ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యా బోధన జరుగుతుం దని తను కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు మంచి పేరు తెస్తానని ఆమె తెలియజేశారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఎదురుగా టపాసులు పేల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది అలాగే ప్రవేట్ పాఠశాలలో కూడా పదో తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని సాయి వికాస్ 593 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలవగా తరువాత అక్షర పద్మావతి పాఠశాల నిలిచా యని తెలుస్తున్నది నిజాయితీతో పని చేసే ఉపాధ్యా యులు ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠ శాల అయినా ప్రైవేటు పాఠశాల అయినా విద్యార్థులకు ఒకటేనని ఇప్పుడు వచ్చిన ఫలితాలు బట్టి నిరూపిత మైనది మండల ప్రజలు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ కుఆపాఠశాలలోపనిచేసే ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది విద్యార్థులకు మార్కులుప్రామా ణికంకాదని తల్లిదండ్రుల గమనించాలని విద్యార్థులను ఎవరిని కూడా మానసికంగా ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడరాదని సమాజ సేవకులు తెలియజేస్తూ ఉన్నారు



# ప్రజల సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

### – వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత – సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వన్యప్రాణుల సంరక్షణ,అటవీ సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతని,ప్రజలందరూ సహకరిస్తేనే వీటిని మనం సమతూకంలో కాపాడుకోగలమని మదనపల్లె సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు అన్నారు.బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ ఎంతో కీలకంగా బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు.కళాజాతల ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు అనుకుని ఉన్న పంట పొలాల వద్దకు తాగునీటి కోసం వన్యప్రాణులు రావడం సహజంగా జరుగుతుందని,ఈ సమయంలో రైతులు వాటిని గుర్తించి తమకు సమాచారం అందిస్తే వాటిని పట్టుకొని తిరిగి అటవీ ప్రాంతంలో వదిలేందుకు ఆస్కారం ఉంటుం దన్నారు.ఎవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని,వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు.వన్యప్రాణులను వేటాడడం, చంపడం,వాటికి ఉచ్చులు బిగించడం,ఉరులు వేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు.దీనివల్ల ఎన్నో సమస్యలు ఎదురవుతాయని వివరిం చారు.ఇటీవల మదనపల్లె మండలం,పొన్నేటి పాలెం గ్రామంలో చిరుత మృతి చాలా బాధాకరమన్నారు. చిరుతను వేటాడేందుకు ఏమైనా పుట్ర జరిగిందా అన్న కోణంలో సమగ్ర దర్యాప్తును కొనసాగిస్తున్నామన్నారు.వన్యప్రాణాల వల్ల రైతులు పంట పొలాలు నాశనమైన లేదా పశుసంపద నష్టపోయిన సంబంధిత వీఆర్వో ద్వారా తమకు ఆస్తి నష్టం లేదా పశువుల నష్టం జరిగిందని సర్టిఫికెట్ తీసుకొస్తే వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. కావున అధికారులతోపాటు ప్రజలు,గ్రామస్తులు అడవి జంతువులను సంరక్షించేందుకు కృషి చేయాలని,అడవికి నిప్పు పెట్టకూడదని తెలియజేశారు.ఈ సమావేశంలో ఎఫ్ఆర్ఓ జయప్రసాదరావు, మదనమోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** విద్యాహక్కు చట్టం మేరకు 2025 - 26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి జి వెంకటసుబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించారని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఉచిత విద్యను అందించడానికి అన్ని ప్రయివేట్ పాఠశాలలు ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు తమ వివరాలను విద్యాశాఖ వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ నెల 28 నుంచి వచ్చే నెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా వచ్చే నెల 16 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థుల ప్రవేశాలకు అర్హతల ఆధారంగా లాటరీ ద్వారా మొదటి విడత సీట్లు కేటాయిస్తామన్నారు. వివరాలను 21 నుంచి 24వ తేదీ మధ్య ప్రకటిస్తామని పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న వర్గాల వారు అనగా అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులు మరియు దివ్యాంగులకు ఐదు శాతం, షెడ్యూలు కులాల వారికి 10 శాతం, షెడ్యూల్డ్ తెగలవారికి నాలుగు శాతం, బలహీన వర్గాలకు చెందిన బిసి, మైనారిటీ, ఓసి అనగా గ్రామీణ ప్రాంత కుటుంబాలకు సంవత్సరం ఆదాయము రూ 1,20,000 మరియు పట్టణ ప్రాంత కుటుంబాలకు సంవత్సర ఆదాయము రూ 1,44,000 లోబడిన కుటుంబాల పిల్లలకు ఆరు శాతము ప్రకారము 25 శాతం సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. స్టేట్ సిలబస్ ను అనుసరిస్తున్న పాఠశాలలో ఒకటవ తరగతిలో ప్రవేశానికి ఐదు సంవత్సరాల వయసు నిండి ఉండి, జూన్ 01, 2019 నుండి మే 31 2020 మధ్య జన్మించి ఉండాలన్నారు. సీబీఎస్ఈ, ఐసిఎస్ఇ, ఐ బి సిలబస్ ను అనుసరిస్తున్న పాఠశాలలలో ఒకటవ తరగతిలో ప్రవేశానికి ఆరు సంవత్సరాల వయస్సు నిండి ఉండి, ఏప్రిల్ 01 2018 నుండి మార్చి 31 2019 మధ్య జన్మించి ఉండాలన్నారు.

# పదవ తరగతిలో 341 మందికి 263 మంది ఉత్తీర్ణత

### మండలం ఫస్ట్ గర్ల్స్ హై స్కూల్ ఆఫిఫా 574 మార్కులు

**చిన్నమండెం మేజర్ న్యూస్ :** చిన్నమండెం మండలంలో 2024 25 సంవత్సరం గాను 10వ తరగతి విద్యార్థులు 341 మంది పరీక్షలు రాయగా అందులో 263 మంది ఉత్తీర్ణత అయినట్లు ఎంఈఓ శివ నాయక్ తెలిపారు చిన్నమండెం గర్ల్స్ హై స్కూల్ నుండి 574 మార్కులు ప్రథమ స్థానము సాధించక రెండవ స్థానం కస్తూరిబా పాఠశాలకు చెందిన యశ్విత 571 మార్కు తో రెండో స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. జడ్పీ హైస్కూల్ బాలుర లో 44 మందికి 28 మంది ఉత్తీర్ణత సాధించారు గర్ల్స్ హైస్కూల్లో 55 మందికి 47 మంది కస్తూర్బా హై స్కూల్ 59 మందికి 33 మంది ఉర్దూ హైస్కూల్ నందు 21 మందికి 21 మంది మల్లూరు హైస్కూల్ నందు మల్లూరు హైస్కూల్ నందు 36 మందికి 27 మంది టీ చాకిబండ హై స్కూల్ నందు 30 మందికి 27 మంది దిగువ గొట్టి వీడు హై స్కూల్ నందు 18 మందికి 13 మంది మాడల్ హై స్కూల్‌నందు98 మందికి 94 మంది ఉత్తీర్ణత సాధించినట్లుఎంఈఓశివానాయక్ తెలిపారు.

# పది ఫలితాల్లో కె.వి పల్లి మండల విద్యార్థుల ప్రతిభ

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** 2024-2025 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని మండల విద్యా శాఖాధికారులు శ్రీ పి.రెడ్డి భాషా మరియు శ్రీ డి సుబ్రమణ్యం రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.మొత్తం మీద 475 మంది పరీక్షలు వ్రాయగా 372 మంది పాసయ్యారని 76 శాతం ఉత్తీర్ణత సాధిం చారని వారు అన్నారు. జి.కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సి.జీవన్ చందు 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలువగా, సొరకాయల పేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి ఎస్. యూనస్ 579 మార్కులుసాధించిద్వితీయ స్థానం సాధిం చగా,ఏపీ మోడల్ స్కూల్, కె వి పల్లి విద్యార్థి జి.యోగేష్ కుమార్ మరియు ఏపీ రెసిడెన్షియల్,గ్యారంపల్లి విద్యార్థి బి.తులసీ రామ్‌ఇరువురూ 575 మార్కులతో సంయు క్తంగా మండల తృతీయ స్థానంలో నిలిచా రని మండల విద్యాధికారులు తెలియజేశారు. అంతేగాక ఉత్తీర్ణత సాధించిన మండల పరిధి లోని విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పరీక్షలు తప్పిన విద్యార్థులు మనోధైర్యంతో తిరిగి బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని కోరారు.





# మాకు న్యాయం చేయండి



విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్

**రాజంపేట,మేజర్ న్యూస్ :** ఇటీవల ఇటీవల ప్రభుత్వం జారీచేసిన డీఎస్సీ నోటిఫికేషన్ నిరుద్యోగ దివ్యాంగులకు తీవ్ర నిరాశ కలిగించింది గతంలో ఇచ్చిన జీఓ ప్రకారం డిగ్రీలో 40 శాతం మార్కులు ఉంటే బిఈడి చేయడానికి అవకాశం కల్పించారు. అదేవిధంగా టెట్లో కూడా అవకాశం కల్పించారు. గతం గతంలో జరిగిన డీఎస్సీలలో డిగ్రీలో 40 శాతం మార్కులు ఉంటే డీఎస్సీ కి అవకాశం కల్పించారు. కానీ కొత్తగా జారీ చేసిన డీఎస్సీ 2025 నోటిఫికేషన్ ప్రకారం డిగ్రీలో 45 శాతం మార్కులు నిబంధన పెట్టడం జరిగింది . దీనితో టెట్లో అర్హత సాధించినప్పటికి డీఎస్సీ లో అవకాశం కోల్పోవడం జరుగుతుంది. కావున ప్రభుత్వం దివ్యాంగుల పైన మానవత దృక్పథంతో ఈసారి డీఎస్సీలో మాకు అవకాశం కల్పించి న్యాయం చేయవలసిందిగా కోరుతు న్నాము అదేవిధంగా డిఎస్సి లో ఇచ్చిన రోస్టర్ లో శారీరక వికలాంగులకుఒకపోస్ట్కూడా కేటాయించక పోవడం చాలా బాధాకరం.రోస్టర్ విధానం సరిచేసి శారీరక విభిన్న ప్రతిభావంతులకు రోస్టర్, రిజర్వేషన్ విధానంలో డీఎస్సీ నందు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము.

# కాంగ్రెస్ పార్టీలో పలువురికి కీలక బాధ్యతలు

– మదనపల్లె టౌన్,రూరల్ అధ్యక్షులుగా మహబూబ్ పీర్,అర్బాజ్ నియామకం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత లభించింది.మదనపల్లి పట్టణ కాంగ్రెస్ మైనారిటీ ప్రెసిడెంటుగా మహబూబ్ పీర్,మదనపల్లి మండల రూరల్ మైనారిటీ ప్రెసిడెంటుగా షేక్ అర్బాజ్లను నియమిస్తూ డీసీసీ మైనారిటీ చైర్మన్ యస్. సయ్యద్ అలీ,ఏపీసీసీ డెలిగేట్ యస్.యండి. గౌస్ కలిసి బుధవారం నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి సీనియర్ నాయ కులు షేక్ రెడ్డీ సాహెబ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మహబూబ్ పీర్,అర్బాజ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి,2029లో అధికారంలోకి తీసుకు రావడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు.దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యమన్నారు.ఈ పదవులు రావడానికి సహ కరించిన ఏఐసీసీ మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి,ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి,రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి యన్.తులసిరెడ్డి, ఏపీసీసీ మైనారిటీ చైర్మన్ దాదాగాంధి,ఏపీసీసీ డెలిగేట్ యస్.యండి.గౌస్,డీసీసీ అధ్యక్షులు గాజుల భాస్కర్, మదనపల్లి ఇంచార్జి యం.పవన్ కుమార్ రెడ్డి,డీసీసీ జనరల్ సెక్రటరీ పి.మహమ్మద్ అలీ ఖాన్,మదనపల్లి నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్,పీసీసీ మైనారిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్.కె. బాషాకి, పీసీసీ మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# పుల్లంపేట మండల ప్రగతిపై డిఎల్డిఓ,ఎంపీడీవో సమీక్ష సమావేశం

**పుల్లంపేట,మేజర్న్యూస్ :** పుల్లంపేట మండలంలో హౌసింగ్ మరియు ఉపాధి హామీ అభివృద్ధి పనుల మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్డిఓ నరసింహమూర్తి మాట్లాడుతూ కలెక్టర్ మనకు ఇచ్చిన మండల టార్గెట్ ను కచ్చితంగా పూర్తి చెయ్యాలని, హౌసింగ్ మీద కలెక్టర్ దృష్టి పెట్టారని,ప్రభుత్వం వారు అదనపు సాయంగా అందిస్తున్న డబ్బులను ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పంచాయతీ కార్యదర్శులు సమిష్టి కృషితో ముందుకుసాగాలని,పుల్లంపేటమండలమునుప్రగతిలోకి తీసుకురావా లని డిఎల్డివో తెలియపరిచారు.అదే విధంగా ఉపాధి హామీని కూడా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉంచారని, మ్యాండేజ్ పెంచాలని



సమ్మర్లో ఉపాధి కూలీలను తగు జాగ్రత్తలు తీసుకొని వడదెబ్బ తగల కుండానివారించాలని,కూలీలకుసదుపాయంగా నీరును అందించాలని ఎంపీడీవో వరప్రసాద్ తెలియపరిచారు.ఏవో శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ ఏఈవిజయ్కుమార్, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 30 నుండి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** తమ ఆస్తులు క్రయవిక్రయాలు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్లాట్ బుకింగ్ ప్రక్రియను ప్రారంభించ బోతుందని అది ఈ నెల 30 నుండి అమ లులోకి రానుందని రాజంపేట సబ్ రిజిస్ట్రర్ బి. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన రాజంపేట పట్టణంలోని రియల్టర్లకు , రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద ఉన్న వెండర్లకు, రైటర్లకు స్లాట్ బుకింగ్ సౌకర్యంపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్లాట్ బుకింగ్ సౌకర్యాన్ని అమలు లోకి తీసుకొచ్చిందని కావున రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన వాళ్ళ ఖచ్చితంగా స్లాట్ బుకింగ్ చేయించుకుని బుక్ చేసుకున్న రోజు రిజిస్టర్ కార్యాల యానికి వచ్చి రిజిస్టర్లు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ జరగాలంటే గంటలు గంటలు వేచి ఉండే పరిస్థితి ఉందని ఇకమీదట స్లాట్ బుకింగ్ సౌకర్యంతో ఆ బాధలో తప్పుతాయన్నారు. ఇందులో మధ్య వర్తుల ప్రమేయం లేకుండా నిమిషాల వ్యవధిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుం దన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 30వతేదీనుంచి అమలులోకి వస్తుందన్నారు. క్యూఆర్కోడ్ లేదా పబ్లిక్ డేటా ఎంట్రీ వెబ్సైట్ లేదా ఐజిఆర్ఎస్ వెబ్సైట్లోకి వెళ్లి మూడు విధానాల ద్వారా చేసుకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. భూములు, ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇతరత్రా అని రిజిస్ట్రేషన్ సంబం ధించిన స్లాట్ బుకింగ్ ఆ వెబ్సైట్లో లభిస్తుం దన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవాలను కున్నవారుముందుగాస్లాట్ బుకింగ్ చేసుకొని ఆ తేదీన వచ్చి రిజిస్టర్ చేసుకోవాలన్నారు.



# ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులు మృతి బాధాకరం

– నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జమ్ముకాశ్మీర్లో ఉగ్రవాదుల కాల్పుల్లో సుమారు 30 మంది పర్యాటకులు మృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.ఉగ్ర దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగాబుధవారంఆయన మాట్లాడుతూ ఇలాంటిఘటనతోభారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని,దేశం మొత్తం ఏకతాటిపైకి వచ్చి ఉగ్ర మూకలను తరిమికొట్టాలని పిలు పునిచ్చారు. ఉగ్రవాద మూకల విషయంలో కఠినంగా వ్యవహరించా లనికేంద్రాన్ని కోరారు. ఇటు వంటి ఘటనలు పునరా వృతంకాకుండాచూడాలని కోరారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుడిని ప్రార్థిం చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బత్యాల



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం మన్నూరు లో ఏనుగుగుంటలో శ్రీ గోదా మహాలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయభూమిపూజకార్యక్రమంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా బుధవారం విచ్చేసి భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా గ్రామస్తులు బత్యాలని శాలువ కప్పిపూలమాలతో ఘన ఒగా సత్కరించిస్వామివారితీర్థప్రసాదాలు అం దజేశారు. మన్నూరు విజయ. ఈడిమడకల కుమార్పలువురుకూటమి పార్టీ లనాయ కులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# టెన్త్లో ప్రభుత్వ హైస్కూల్‌లల్లో మండల ఫస్ట్ ఫినిహాస్

**రాజంపేట, మేజర్న్యూస్:** రాజంపేట మం డలం కొత్త బోయినపల్లి ఎస్. జె.యస్.ఏం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థి పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో జి. ఫినిహాస్ అనే అనే విద్యార్థి 590 మార్కులతోమండల ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలలో మొత్తం 75 మందికి 59 మంది 81 శాతం మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు భారతి ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# మారుమూల ప్రాంతానికి చెందిన కొండేటి అమృతకు 532 మార్కులు

**పుల్లంపేట,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొండేటి అమృత బుధవారం విడుదలైన పదవ తరగతిఫలితాల్లో532మార్కులు సాధం చింది. మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థిని మంచి మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.కొండేటి అమృత సాఫ్ట్ బాల్ లోను క్రీడాకారిణిగా రాష్ట్రస్థాయిలో రాణిస్తుంది.



# విపత్కర పరిస్థితులలో మహిళలు మనోధైర్యం కలిగి ఉండాలి

- మదనపల్లి డీఎస్పీ ఎస్.మహేంద్ర సూచనలు - ఆదిత్యలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్,కెరియర్ గైడెన్స్ సెల్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డిఎస్పి మహేంద్ర, సిఐవెంకటరమణశక్తిటీంఇన్చార్జ్ఎస్.ఐ గాయత్రిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ వినియోగించి తక్షణ సహాయం పొంద వచ్చునని తెలిపారు.ఈ యాప్ ద్వారా సమీప పోలీస్ స్టేషనకు సమాచారం చేరుతుందని తక్షణమే స్పందన లభిస్తుందని చెప్పారు.సిఐ వెంకటరమణ మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అంకితభావంతో ఉండాలని విద్యార్థులు ధైర్యంగా ఎదిగేలా పోలీసులు అండగా ఉంటారని చెప్పారు.అలాగే శక్తి టీమ్ ఇన్చార్జ్ గాయత్రి శక్తి యాప్ ని డౌన్లోడ్ చేయడం దాని వినియోగ విధానం మరియు ప్రత్యేక ఫీచర్లు గురించి విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళలకు భద్రతపై విశ్వాసం పెరిగి సాంకేతిక సాయంతో వారు మరింత బలంగా ముందుకుసాగాలనిఅధికారులుఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్ బాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్ రెడ్డి,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇంచార్జ్ నళిని మరియు కెరియర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ ఈశ్వర్ రెడ్డి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఏఈ సురేంద్రకు ఘన స్వాగతం...



**తంబళ్లపల్లె మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండల విద్యుత్ శాఖ ఏఈగా సురేంద్రకు స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. గత ఐదేళ్లుగా తంబళ్లపల్లె మండలానికి విద్యుత్ శాఖకు ఎఈలేకపోవడంతోఇబ్బందులు ఎదురయ్యాయి. బుధవారం సత్యసాయి జిల్లా నల్లచెరువు నుండి సురేంద్ర తంబళ్లపల్లె ఎఈగా బాధ్యతలు చేపట్టడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు సబ్ ఇంజనీర్ శేషుబాబు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో సిబ్బంది దృశ్యాలవలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఏ ఈ సురేంద్ర సహచరఉద్యోగులకుకృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని విద్యుత్ శాఖ కు సంబంధించిన రైతులు, వ్యాపారులు, కక్షిదారుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తన సహచర సిబ్బంది సహకారంతో కృషి చేస్తానని కిందిస్థాయి సిబ్బంది తనకు పూర్తి సహకారం అందించాలనికోరారు.ఏఈలురామ లక్ష్మణ్, ప్రసాద్, మస్తాన్,ఎంఈఓత్యాగరాజు,ఎల్ఐలు భాస్కర్,నాగరాజు,లైన్మెన్లుఅప్పిరెడ్డి, శంకర, సిబ్బందిఖాజా పీర్,ఆమీన్, నాగేంద్ర ప్రసాద్, శ్రీకాంత్,భాస్కర్,ఇంతియాజ్,కాలేశా, సురేష్,నాగేంద్ర,నాలుగుసబ్ స్టేషన్ ల పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్యుడి ఇంట వికసించిన విద్యాకుసుమం

- 582 మార్కులతో మెరిసిన ఆర్.సంయుక్త



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో బి.కొత్తకోట నగర పంచాయతీ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు సీ.ఆర్.చిన్నికృష్ణ కుమార్తె సీ.ఆర్.సంయుక్త 600 మార్కులకుగాను582మార్కులుసాధించి సత్తాచాటింది. అదేవిధంగా బడికాయలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని 571 మార్కులతో ప్రతిభ కనబరిచింది.ఈ సందర్భంగా సి.ఆర్.చిన్నకృష్ణ మాట్లాడుతూ నా కుమార్తెకు చిన్నతనం నుండి చదువులపై ఎంతో ఆసక్తి అని,మేము ఎంతగానో ప్రోత్సహించడం జరిగిందన్నారు. దీంతో పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డితోపాటు మండలంలోని వైసీపి నాయకులు, ప్రముఖులుసంయుక్తకుశుభాకాంక్షలు తెలిపారు.ఇదే స్ఫూర్తితోభవిష్యత్తులోమరిన్నిఉత్తమ ఫలితాలు సాధించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పది ఫలితాల్లో న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

- కరస్పాండెంట్ ఎన్.రామకృష్ణారెడ్డి,ఛైర్మన్ వై.మంజుల రెడ్డి హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఏపీ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి -2025 ఫలితాల్లో మదనపల్లి పట్టణం, ఎస్బిఐ కాలనీ ఎక్స్టెన్షన్ నందు గల న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 600 మార్కులకుగాను ఎస్.ఆసిఫా 576, ఎం.గౌసియ 572, డి.సేతు మాధవి 566 మార్కులు సాధించి సత్తాచాటారని, అదే విధంగా 15 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.ఇందులో భాగంగా పాఠశాల ఆవరణంలో కరస్పాండెంట్ ఎన్.రామకృష్ణా రెడ్డి,ఛైర్మెన్ వై.మంజుల రెడ్డిలు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యా ర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈఫలితాల వెనుక ఉపాధ్యాయుల కృషి, విద్యా ర్థులు కఠోర శ్రమ దాగి ఉందన్నారు.ప్రతి ఏడాది తమ పాఠశాలపదవతరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం గర్వకారణ మన్నారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేస్తామని వెల్లడించారు.కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యా యినీ, ఉపా ధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో మెరిసిన ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలలు



**కలికిరి మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. స్థానిక మండలం అక్షర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జీవన్ కుమార్ 590/600మార్కులతోఅగ్రస్థానంలో నిలిచారు. మొత్తం 32 మంది పరీక్ష రాయగా 31 మంది ఉత్తీర్ణులై ఉత్తమ మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు. తపస్య పాఠశాల నందు 555/ 600 మార్కులతో ఆర్ భవ్య శ్రీ ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 22 మంది పరీక్ష రాయగా 21 మంది ఉన్నత మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ఇండియన్ పబ్లిక్ హై స్కూల్ నందు 587/600 మార్కులతో గోవర్ధన్ రెడ్డి పాఠశాలలో అగ్ర స్థానం పొందాడు. జ్యోతి బాపులే పాఠశాలనందు 583/600 మార్కులతో లక్ష్మీ ప్రియ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా నిలిచింది. ప్రభుత్వబాలికోన్నత పాఠశాలలో 578/600 మార్కులతో జెన్నీఫర్ సలోని అగ్రస్థానంలో నిలిచింది.క్రమశిక్షణతోచదివి మంచి మార్కులు సాధించిన విద్యా ర్థులను ఆయా పాఠశాలప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# శ్రీ ప్రత్యూష హై స్కూల్ విద్యార్థుల విజయదుందుభి



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేట టౌన్ నందలి పాఠశాలలో తమ్మిరెడ్డి జ్యోతి 566 మార్కులు సాధించి టౌన్ లో మొదటి స్థానాన్ని వీ. నికిత 557 మార్కులతో రెండవ స్థానాన్ని, బి .కరిష్మా 549 మార్కులతో మూడో స్థానాన్ని, కే. జ్ఞానలహరి 548 మార్కులు సాధించి శ్రీ ప్రత్యూష హై స్కూల్ పేరును నిలబెట్టారని కరస్పాండెంట్ శ్రీ కాసల భాను ప్రసాద్ తెలియజేశారు. పరీక్షకు 31 మంది విద్యార్థులు హాజరుకాగా 30 మంది విద్యార్థులు పాస్ అయ్యి 97% ఉత్తీర్ణత సాధించామని తెలియజేశారు. మా పాఠశాలలోని విద్యార్థులు అందరూ గ్రామీణ ప్రాంతానికి చెందిన వారిని వీరికి మంచి మార్కులు రావడం చాలా సంతోషించదగ్గ విషయమని ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ మరియు హెడ్ మాస్టర్ జి. సుబ్బనరసింహులు తెలియజేశారు. అలాగే 10 మంది విద్యార్థులకు 500 మార్కులు పైబడి రావడం ప్రతి ముగ్గురిలో ఒకరికి 500 మార్కులు సాధించడం పై ఉపాధ్యాయులను కరస్పాండెంట్ అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల విజయోత్సవ సంబరాలు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో 2025 సంవత్సరం పదవ తరగతి ఫలితాల విజయోత్సవ సంబరాలు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరిపారు.శ్రీ శారదా విద్యా మందిర్ విద్యార్థులు మూడే విజయ్ కుమార్ నాయక్ 592.,రాళ్లపల్లి సమీర అంజుమ్ 591, ఎస్ జోషిక రెడ్డి 586,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని. క్యాత్యశ్రీ 577 సోంపల్లి జడ్పి హై స్కూల్ విద్యార్థి ఎస్.నౌషాద్ 572, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్.ఉస్మాన్ అంజుమ్ 561 మార్కులు సాధించారు. వారిని మండల విద్యాశాఖాధికారులు వెంకట్రమణ, శంకరయ్యలు, అభినందించారు.ఈకార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.క్రిష్ణారెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత,శ్రీ శారదా విద్యమందిర్ ప్రిన్సిపాల్వాణిసనత్,ఉపాధ్యాయులు ఆనంద్, శిరీషా, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## అత్యుత్తమ మార్కులతో సత్యసాయి హైస్కూల్ విద్యార్థుల జయకేతనం

- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ ఇ.వెంకట రెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో మదనపల్లె పట్టణం,ప్రశాంత్ నగర్ నందు ఉన్న సత్యసాయి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.లోహిత్ రెడ్డి 578 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా,సాత్విక్ 558,నవీన్ 544,ఊహ 536, భువనశ్రీ 530,అక్షిత్ 504 మార్కులతో సత్తాచాటారు.కరస్పాండెంట్ వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించి మిఠాయిలు తినిపించారు.ఇంతటి అద్భుత ఫలితాలు సాధించి పాఠశాల కీర్తిప్రతిష్టలు పెంచిన విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు.భవిష్యత్తులో ఇంతకంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

## వడ్డీ కోటేశ్వరరావు మృతికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు టౌన్ అంబేద్కర్ నగర్కు చెందిన వడ్డీ కోటేశ్వరరావు బొజ్జ కోడూరు హిందూ స్మశాన వాటిక ల సహాయకుడు అనారోగ్యంతో మృతి ఆయన భౌతిక కాయానికి ఘన నివాళులర్పిస్తున్న కోడూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, వైఎస్ఆర్పి బీసీ నాయకులు పసుపులేటి లక్ష్మయ్య ,గణేష్ మైనార్టీ నాయకుడు ఫారుక్ లు పాల్గొన్నారు.

## డ్రైవర్కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లోని మాధవరం పోడు పంచాయతీ సమీపంలో కడప, చెన్నై హైవేపై టాటా ఏసి వాహనం ఎదురుకెదురుగా లారీ ఢీ కొన్న సంఘటనలో తిరుపతి నుంచి కడప వైపు వస్తున్న లారీ అరటి కాయల లోడుతో ఉన్న టాటా ఏసి వాహనం ను ఢీకొట్టడంతో డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కుపోయిన తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు.హుటాహుటిన స్థానికులు 108 ద్వారా గాయపడిన డ్రైవరు ను రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్.ఎస్.సీ ఫలితాల్లో గౌతమ్ హైస్కూల్ విద్యార్థుల విజయదుందుభి

- 595 మార్కులతో సత్తాచాటిన బి.నిహారిక - అభినందించిన కరస్పాండెంట్ ఎన్.లక్ష్మీ నారాయణ




**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో నీరుగట్టువారి పల్లిలోని గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎన్.లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు.ఇందులో భాగంగా గౌతమ్ హైస్కూల్ ఎదుట విద్యార్థులతో కలసి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగె కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టి,అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాలలో బి.నిహారిక 600 మార్కులకుగాను 595 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచిందని ప్రకటించారు.అలాగే ఏ.సిరివల్లి 589 మార్కులు,ఆర్.చైతన్య కుమార్ 582, ఎం చంద్రలేఖ 581 మార్కులు సాధించారన్నారు.అంతే కాకుండా 100 శాతం ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఇదే క్రమంలో సిరివెన్నెల 576,డి.యశ్వంత్ 572,కె.భవిత 571, ఎన్.తేజశ్వని 560, ఎస్.నరసింహులు 559,జి.అరవింద్ రెడ్డి 556,ఎస్.ముజామిల్556,కె.సౌమ్య 554, ఇ.మౌనిక 553, జి.భాను ప్రకాష్ 552, టి.హారిక 551 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. వీరితో పాటు మరో పది మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గర్వకారణ మన్నారు. తమ పాఠశాలలో ప్రతి ఏడాది ఉత్తమఫలితాలు సాధిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో వచ్చే సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామన్నారు.ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థినీ, విద్యార్థులకు,ఇందుకు సహకరించిన ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్రవాదంతో సమాజానికి పొంచి ఉన్న ముప్పు

- డీసీసీ మహిళ అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా ఆవేదన



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఉగ్రవాదులు సమాజానికి మంచిది కాదని, ఉగ్రవాదాన్ని అంతమొందించాలని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంగళవారం ఉగ్రవాదులుజమ్మూకశ్మీర్ సహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో కాల్పులకు తెగబడిన ఘటనపై ఆమె స్పందించారు.ఈ సందర్భంగా రెడ్డి నిగార్ సుల్తానా మాట్లాడుతూ ఇది క్షమించరాని నేరమన్నారు. అమాయక పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ఉరితీయాలని డిమాండ్ చేశారు.భారతదేశంలో ఎంతో శాంతి,సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత దేశంపై పగతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు.ఇలాంటి ఘటనలతో భారతీయులఆత్మస్థైర్యందెబ్బతీయ లేరని,ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉగ్రవాదం ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్న భూతమని,ఆ భూతాన్ని అంతం చేయడానికి ప్రపంచ దేశాలు ఏకం కావాలని ఆమె పిలుపునిచ్చారు.దేశంలో ఉగ్రదాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన పర్యటకుల ఆత్మకు శాంతి చేకూరాలని,క్షతగాత్రులుత్వరగా కోలుకోవాలనిభగవంతుని ప్రార్థించినట్లు వెల్లడించారు.

## ప్రభుత్వ జడ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్ విజయ ఢంకా మ్రోగించిన విద్యార్థునులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని చిట్వేల్ రోడ్డు నందు ఉన్న ప్రభుత్వ జడ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్ లో 144 మంది విద్యార్థునులకు గాను 101 విద్యార్థునులు పప్రథమంగా విజయాన్ని అందుకోవడం విశేషం. ఇందులో మండలంలో ప్రభుత్వ జడ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థునులు రాణించి ప్రథమ శ్రేణి 587 మార్కులతో సి గీతిక, ద్వితీయ శ్రేణి 568 మార్కులతో యస్ పద్మశ్రీ, తృతీయ శ్రేణి 563 మార్కులతో పి వర్షిత ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ పాఠశాలకు వన్నె తెచ్చారని ప్రధానోపాధ్యాయులు రామయ్య అన్నారు.ఇది ఇలా ఉండగా ప్రభుత్వ హాస్టల్లో ఉన్న విద్యార్థులు హాస్టల్ వార్డెన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రుసుముతో కష్టపడి చదువుకుని ముగ్గురు విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు ప్రథమ శ్రేణి 539 మార్కులతో వెంకటరెడ్డి పల్లికి చెందిన ఎం దీపిక, అలాగే ద్వితీయ శ్రేణి 532 మార్కులతో అనంతరాజుపేట, నారాయణ రాజు పోడు చెందిన నార్ల తేజోమయిఉత్తీర్ణతసాధించిఅటు పాఠశాలకు,టు హాస్టల్ కు మంచి పేరు తేవడం గమనార్హం.ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు సి రామయ్య ఆకాంక్షించారు.ఏది ఏమైనప్పటికి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంత బాగా చదువుకుని మంచి ఫలితాలనుసాధించారనిప్రధానోపాధ్యాయులను,ఉపాధ్యాయులను,వారి బృందానికి చక్కటి వన్నె తెచ్చారని విశ్లేషకులు చర్చించుకుం

## పది ఫలితాల్లో మెరిసిన సాయి విద్యానికేతన్ హైస్కూల్ ఆణిముత్యాలు

- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ ఎం.శ్రీనివాసరావు - ఆనంద నిలయంలో వృద్ధులకు అన్నవితరణ



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి - 2025 ఫలితాల్లో పట్టణంలోని నీరుగట్టువారి పల్లె నందు గల సాయి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు సృష్టించారు. మొత్తం 600 మార్కులకుగాను పి.కీర్తిశ్రీ 586,ఆర్.మేఘన 571,కే.నవ్య భారతి 570, బి.నవ్య శ్రీ 568 మార్కులు సాధించి సత్తాచాటారు.మొత్తం 14 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారు.పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించిన వేళ బైపాస్ రోడ్డు నందు గల ఆనంద నిలయంలోని వయోవృద్ధుల సమక్షంలో విజయోత్సవ సంబరాలు జరుపుకొని వారికి మిఠాయిలు పంచిపెట్టి రెండు పూటలు భోజన సదుపాయం కల్పించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు,కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకారం అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని ఆనంద నిలయంలో సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉంద న్నారు.అనంతరం ఆనంద నిలయం నిర్వాహకులు డాక్టర్ స్వాతి,చక్రపాణిలు మాట్లాడుతూ పది ఫలితాల్లో బ్రహ్మాండమైనమార్కులు సాధించిన విద్యార్థులకు అభినంద నలు తెలిపారు.ఈ గొప్ప విజయంలో యాజమాన్యం కృషి ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ఉత్తమమైన ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యానికి ,ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెన్త్ ఫలితాల్లో జడ్పీ బాలికల హైస్కూల్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు టెన్త్ ఫలితాల్లో సత్తాచాటారు. గీతిక 600 మార్కులు గాను 587 మార్కులు సాధించగా, పద్మశ్రీ 600 మార్కులు గాను 563, వర్షిత 600 మార్కులు గాను 563 మార్కులు సాధించారని పాఠశాల హెచ్ఎం రామయ్య తెలిపారు. జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో ఇన్ని మార్కులు సాధించడం అధ్యాపకులు చెప్పిన పాఠాలను ఎప్పటికప్పుడు చదువుకుంటూ ఎన్ని మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉన్నదని గీతిక తెలిపారు .అనంతరం విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం రామయ్య అభినందించారు.

## నేడే గురుకుల ప్రవేశ పరీక్ష

**కేవి పల్లి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థచే నడుపబడుతున్న గురుకుల పాఠశాలల్లో మరియు గురుకుల జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ప్రవేశ పరీక్ష అన్నమయ్య జిల్లా రాయచోటి నందు నాలుగు పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం చెన్నకేశవులు ఒక ప్రకటన చేసారు. ఈనెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కే రామాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నేతాజీ సర్కిల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రవేశానికి 474 మంది విద్యార్థులకు 5వ తరగతిలో పూర్తి సీట్లకు, 6,7,8 తరగతులలో మిగులు సీట్లకు ప్రవేశ పరీక్ష పెట్టబడును. అదేవిధంగా మధ్యాహ్నం 2:30 నుండి 5 గంటల వరకు గురుకుల జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్ష పై మూడు కేంద్రాలతో పాటు మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 691 మందికి ప్రవేశ పరీక్ష జరుగునని జిల్లా కోఆర్డినేటర్ తెలియచేసారు. ప్రవేశ పరీక్ష సమయానికి ఒక గంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవలెను. %ూవీ=% బార్ కోడింగ్ జవాబు పత్రం ఇవ్వబడుతుంది. దానిలో సరిఅయిన సమాధాన సర్కిలను బ్లూ లేదా బ్లాక్ పెన్నుతో బబ్లింగ్ చేయవలసి ఉంటుంది.ఒకదానికంటే ఎక్కువ సర్కిల్ ను బబ్లింగ్ చేస్తే మార్కులు కోల్పోతారు. విద్యార్థులు హాల్ టికెట్లను %ఖజూతీం ఖజూఎటంం.ఱఅ% వెబ్సైట్లో ఉంచబడిన హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రానికి గంట ముందే రావలెను. సందేహాల కొరకు జిల్లా కోఆర్డినేటర్ 87126 250 76 నంబర్ను సంప్రదించవచ్చును.

## 27న విశాఖపట్నంలో బాస్ రాష్ట్ర కమిటీ సమావేశం



**కేవి పల్లి మేజర్ న్యూస్:** భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) రాష్ట్ర కమిటీ ప్రతినిధుల సమావేశం, ఈనెల 27వ తేదీ ఆదివారం "విశాఖపట్నం"లోని అంబేద్కర్ భవన్ (అంబేద్కర్ లైబ్రరీ) నందు నిర్వహించబడుతున్నది కావున బాస్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తప్పక హాజరు కావాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈయన నేడు పీలేరులో పాత్రికేయులతో మాట్లాడుతూ భారతీయ అంబేద్కర్ సేన "లక్ష్యం - మార్గం-కార్యాచరణ" పై ఈ సమావేశం లో చర్చించడం జరిగిందని. లిఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బాస్ వ్యవస్థాపకులు పీటీయం శివప్రసాద్ మరియు విశ్రాంత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు, ప్రొఫెసర్ కె.ఎస్. చలం , బాస్ కేంద్ర కమిటీ సమన్వయకర్త దుర్గం సుబ్బారావు లు హాజరై, భవిష్యత్ కార్యాచరణపై నూతన రాష్ట్ర కమిటీ ప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తారని, బాస్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ఈసమావేశానికి తప్పక హాజరుకావాలని పాలకుంట శ్రీనివాసులు కోరారు.

## పదవ తరగతి ఫలితాలల్లో మెరిసిన విద్యార్థులు

**- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన బి. సి గురుకుల పాఠశాల**


**- ప్రభుత్వ పాఠశాలలు 67.10 ప్రవేటు పాఠశాల 91. 48 శాతం**

**- మండలం 74.68 శాతం**

**నందలూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నందలూరు విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 600 గాను పాటూరు ప్రభుత్వ పాఠశాల చదివిన విద్యార్థి మందీప్ 589 సాధించి మండల టాపర్‌గా,అలాగే సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థిని హుమైరా 581, బి. సి. గురుకుల పాఠశాలకు చెందిన వెంకట శైలజ 579, పాటూరు పాఠశాల కు చెందిన షణ్ముఖ శ్రీనివాస్ 578, బి. సి. గురుకుల పాఠశాల విషా లక్ష్మీ 577 అత్యధిక మార్కులు సాధించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో బీసీ గురుకుల పాఠశాల 100% ఉత్తీర్ణత అయినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో అన్నమాచార్య పాఠశాల గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జ్ఞాన దీప్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 100% సాధించినట్లు వివరించారు. కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఆశించిన ఫలితాలు సాధించలేక పోయారని ఆయన అన్నారు.




## నేడు మండలంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు : ఎంపీడీవో రాధాకృష్ణ



**నందలూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నేడు మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు అని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి పంచాయతీ కార్యాలయంలో దినోత్సవ వేడుకలు నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసినట్లు ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. అందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యులు మరియు ఎంపీటీసీ సభ్యులతో కలిసి పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను ఉదయం 10:30 కు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 26 యూనిట్ల లోన్లను అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని అవి కెనరా బ్యాంకు - 8, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు -9 భారతీయ స్టేట్ బ్యాంకు -9 కు అనుసంధానంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ లోన్ కు సంబంధించి ప్రక్రియ ఈనెల 15 నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు కొనసాగుతుందని ఆ లోపల అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు.

## 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

**కేవి పల్లి మేజర్ న్యూస్:** కె.వి పల్లి మండలం లోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో రాబోవు 2025-26 విద్యా సంవత్సరానికి 1 వ తరగతి లో 25 శాతం సీట్లకు ఉచిత ప్రవేశాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా ప్రవేశాలు కల్పిస్తున్నారని కె.వి పల్లి మండల అభివృద్ధి అధికారి జి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.నేడు మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యా శాఖాధికారులు పి.రెడ్డి భాషా, డి సుబ్రమణ్యం రెడ్డితో కలిసి సచివాలయ విద్యా సంక్షేమ సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యా హక్కు చట్టం -2009 సెక్షన్ 12(1) (సి) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 1 వ తరగతి లో 25 శాతం సీట్లకు ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నదని ఈ అవకాశం మండలం లో అర్హులైన వారు వినియోగించుకోవాలని తెలిపారు.అదే విధంగా సచివాలయం విద్యా సంక్షేమ సహాయకుల గ్రామ పంచాయతీ పరిధి లో ప్రచారం విరివిగా కల్పించి ప్రజలలోకి తీసుకెళ్లాలని,అర్హులైన వారి చేత కమిషనర్ వారి వెబ్సైటులో దరఖాస్తు చేయించాలని అన్నారు.మండల విద్యా శాఖాధికారులు మాట్లాడుతూ మండలం లో 5 సంవత్సరాలు నిండి,ప్రైవేట్ పాఠశాలకు 3 కి.మీ సమీపం లోని గ్రామాలలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు,హెచ్ ఐ వి బాధితులు,దివ్యాంగులు, షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగలు, బి సి మైనారిటీ మరియు ఓ సి ( అల్పాదాయ వర్గాల) వారు అర్హులని,చిరునామా ధ్రువీకరణ కోసం తల్లిదండ్రులు ఆధార్ కార్డు లేదా ఓటరు కార్డు లేదా రేషన్ కార్డు మొదలగునవి, విద్యార్థి వయసు ధ్రువీకరణ కోసం పిల్లల జనన ధృవీకరణ పత్రం దరఖాస్తు సమర్పణ కు అవసరం అవుతాయని తెలిపారు.ఆన్లైన్ లో అప్లికేషన్ ఏప్రిల్ 28 వ తేదీ నుండి మే 15 వ తేదీ వరకు సమర్పించ వచ్చునని తెలిపారు.మరింత సమాచారం కోసం మండల విద్యా శాఖ కార్యాలయం లో పని వేళల్లో సంప్రదించ వచ్చునని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 18004258599 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలియజేశారు.



## స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయడమే

**- ఏప్రిల్ 30వ తేదీ నుండి చిట్వేల్‌లో ప్రారంభం**



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇకమీదట నుంచి రిజిస్ట్రేషన్ సులభతరం చేయడానికి ఆన్లైన్ స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు సబ్ రిజిస్టర్ %ఱ% మారుతీ వరప్రసాద్ తెలియజేశారు ప్రజలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే దాదాపు సమస్యలు తిరీ నట్లేనని ప్రజల అభిప్రాయము సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వెళ్ళినప్పుడు ఎక్కువగా రద్దీ ఉండడం వలన చాలా ఇబ్బందులు పడేవారు కార్యాలయానికి వెళ్ళిన తరువాత సర్వర్ పని చేయకపోతే చాలా ఇబ్బందుల పడి తర్వాత రోజు మరల వెళ్లేవారని అలా కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ వెబ్సైట్లో స్లాట్ బుకింగ్ చేసుకున్నప్పుడు సంబంధిత రసీదు తీసుకొని తమకు ఏ డేటు టైము కేటాయించారు ఆ టయానికి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళితే సమస్య తీరుతుందని రిజిస్ట్రేషన్ అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కూడా ఏప్రిల్ 30వ తేదీ నుండి స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతాయని చిట్వేలిరిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారి సబ్ రిజిస్టర్ మారుతి ప్రసాద్ వేశాడు కాబట్టి ప్రజలు ఈ విధానాన్ని ఉపయోగించుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిందని విజయవంతం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పారదర్శక పరిపాలన అందించడానికి ఇలాంటి విప్లవాత్మక చర్యలు చేపడుతుందని ప్రజలు కూడా అందుకు సహకరించి ఆ పద్ధతిని వినియోగించుకోవాలి.

## పదిలో గోడరేవు పల్లె విద్యార్థినికి రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకులు

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం గూడరేవుపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులైన వీరయ్య, శిరీష దంపతుల కుమార్తె వెన్నెల స్నేహిత 598 మార్కులతో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి అందరి చేత మన్ననలు పొందింది .ఈ విద్యార్థిని తల్లిదండ్రులు ఇద్దరూ కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు . వీరి కుమార్తె తొలత ఒకటి నుంచి 5వ తరగతి వరకు చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివి , ఆరో తరగతికి మదనపల్లి నవోదయ పాఠశాలలో ర్యాంకు సాధించారు. కరోనా సమయంలో ఆన్లైన్ తరగతులు నిర్వహించడంతో రెండేళ్లు పాఠశాలకు వెళ్లకుండా ఇంటికే పరిమితమైంది. పాఠశాల తెలిసిన అనంతరం నవోదయ పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడక పీలేరు పట్టణం కోటపల్లి బాలి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతిలో చేరింది. 8వ తరగతిలో పీలేరు పట్టణంలోని వి ఎస్ఎన్ సిద్ధార్థ పాఠశాలలో చేరి అక్కడే పదవ తరగతి వరకు చదివింది .ఈ సంవత్సరం వార్షిక పరీక్షలు రాసిన ఈ విద్యార్థిని రికార్డు స్థాయిలో 598 మార్కులు సాధించి అందరి చేత ప్రశంసలు అందుకుంది. కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరికి మంచి పేరు తెచ్చిందని గ్రామ సర్పంచి దండు జగన్మోహన్ రెడ్డి తదితరులు ఈ విద్యార్థిని అభినందించి సత్కరించారు. భవిష్యత్తులో వైద్య విద్యను అభ్యసించి సమాజ సేవ చేస్తానని ఈ విద్యార్థిని చెబుతోంది.



# పది పరీక్షలలో రారాజు "రాజు విద్యా సంస్థలు"

టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాజంపేట పట్టణం లోని రాజు హై స్కూల్ కు చెందిన ఇండ్లూరి రెడ్డి రాహిత్యా విశేష ప్రతిభతో సత్తా చాటి జిల్లాలో మూడవ ర్యాంక్ సాధించింది. రెడ్డి రాహిత్యా 600 మార్కులకు 596 మార్కులు సాధించి ఈ ఘనతను చాటింది. చిన్నప్పటి నుంచి చదువులో బాగా రాణిస్తున్న రెడ్డి రాహిత్యా జిల్లాలో మూడవ ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు ఇండ్లూరి చిన్న వెంకట రెడ్డి, సునీత దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రాజు విద్యా సంస్థల కార్యదర్శి చమ్మర్తి లోకేష్ రాజు, సిఈఓ గుంటిమడుగు రఘురామ రాజు, హెడ్ మాస్టర్ వి.మోహన్ రెడ్డి రాహిత్యా ను,అలాగే 595 మార్కులు సాధించిన టి.నాగ కార్తీక్, జీ.నిహారిక లకు జ్ఞాపికలు అందచేసి అభినందించారు. ఈసందర్భంగా చమర్తి లోకేష్ రాజు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని రెడ్డి రాహిత్య జిల్లాలో మూడవ ర్యాంక్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రమశిక్షణ తో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు.

జిల్లా థర్డ్ ర్యాంక్ సాధించిన ఇండ్లూరి రెడ్డి రాహిత్యా





**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ఏపీ టెన్త్ పబ్లిక్ పరీక్షలలో రాజు విద్యా సంస్థల విద్యార్థులు అధిక మార్కులు సంపాదించి సత్తా చాటారని రాజు విద్యాసంస్థల సెక్రటరీ చమర్తి లోకేష్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట రాజు విద్యాసంస్థలలో సత్తా చాటి మార్కులు సాధించిన రాజంపేటకు చెందిన రెడ్డి రాహిత్యకు 600/596 నిహారిక 600/595 నాగ కార్తీక్ లకు 600/595 ఈ సందర్భంగా రాజు విద్యా లోకేష్ రాజు ప్రిన్సిపల్ రఘురామరాజు, హెడ్మాస్టర్ మోహన్ రెడ్డిలతో కలిసి శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో లోకేష్ రాజు మాట్లాడుతూ రాజు విద్యా సంస్థలు 1989వ సంవత్సరంలో రాయచోటిలో తన తాతగారు సుబ్బరాజు ప్రారంభించారని విద్యా సంస్థలను అప్పటినుంచి విద్యలో రాజీ పడకుండా విద్యార్థులకు మంచి ఫ్యాకల్టీని పెట్టి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. క్రమేణ రాయచోటి నుంచి రాజంపేట తిరుపతి వరకు విస్తరించాయని తెలిపారు. టెన్త్ పబ్లిక్ పరీక్షలలో 596 మార్కులు సాధించిరాజువిద్యాసంస్థలనుఅన్నమయ్య జిల్లా లోని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన విద్యార్థులను ఆయన అభినందించారు. 594 నుంచి 590 వరకు మరో 14 మంది విద్యా ర్థులు సాధించారని పేర్కొన్నారు.రాబోయేరోజుల్లోమరింత ఉత్సాహంగా చదివి దేశానికి సేవ చేసే ఉద్యోగాలను సంపాదించి విద్యాసంస్థలకు తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.





# పదవ తరగతి ఫలితాలలో చరిత్ర సృష్టించిన విజయభారతి విద్యార్థులు

– 596 మార్కులతో పి.రెడ్డి సుదీప్,ఏ.మనోజ్ఞలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ – విజయభారతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పలితాలలో పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు చరిత్ర సృష్టించారు.బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో విజయభారతి హైస్కూల్ విద్యార్థులు 600 మార్కులకుగాను 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు.ఇందులో భాగంగా హైస్కూల్ ఎదుట బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా విజయ భారతి విద్యా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో 500 మార్కులకుగాను పి.రెడ్డి సుదీప్ 596,ఏ.మనోజ్ఞ 596 మార్కులు సాధించి విజయభారతిని అగ్రపథాన నిలిపాంన్నారు.అదేవిధంగా కె.షణ్ముఖ ప్రియ 595, పి.భార్గర్ రామ్ 592,గగన్ సాయి నరసింహ 591 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. అలాగే 500 మార్కులకుపైగా 103 మంది విద్యార్థులు సాధించడం తమ విద్యాసంస్థలకు గర్వకారణమన్నారు.అదే క్రమంలో 580 నుండి 589 మార్కులు మధ్య తొమ్మిది మంది సాధించారన్నారు.వీరిలో శ్రీ రెడ్డి,చరణ్ దీప్ రెడ్డి 588 మార్కులు,యస్.సంజన ప్రియ 587,పి.ఇందు 586,వై.గౌతమ్ 585,జి.విజయశ్రీ 585, బి.తనూజ్ 585,యం.యస్ రిల తరణం 585,కె.సుహానా అలీ 583,సి.మోచన రెడ్డి 582 మార్కులు సాదించారని వివరించారు.అదే క్రమంలో 570 నుండి 579 మధ్య లో 10 మంది విద్యార్థులు మార్కులు సాదించారన్నారు.ఇంత మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాదించడానికి తమ విద్యా సంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి,వారి తల్లి తండ్రులు సహకారంతోనే సాధ్యమైందని వివరించారు.ప్రతి ఏటా నాణ్యమైన ఫలితాలతో తమ హైస్కూల్ ఖ్యాతిని, పేరును, ఇనుమడింపజేస్తున్న విద్యార్థులను,నాణ్యమైన బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.అందుకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అందించడంతోపాటు ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు.బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు మాట్లాడుతూ విజయభారతి విద్యాసంస్థ అగ్రగామి ఫలితాలతో మదనపల్లి పట్టణానికే గర్వకారణంగా నిలుస్తోందనడంలో అతిశయోక్తి లేదన్నారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశ్చిత,రెడ్డి రాణి,బిజెపి నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్,సాయి శేఖర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# టిడిపి కార్యకర్తలు ఆనందంగా ఉండాలి

వివాహానికి హాజరైన పంతగాని నరసింహా ప్రసాద్



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** టిడిపి కార్యకర్తల కుటుంబాలలో ఆనందం ఉండాలని, ప్రతి కార్యకర్తకు మంచి చెడులలో ప్రతి నాయకుడు అండగా ఉండాలని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంత గాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. బుధవారం రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం పీవీజీ పల్లి కి చెందిన శివప్రసాద్, శిరీష ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, అందుకే ఎవరు ఆహ్వానించినా తమ కుటుంబ సభ్యుల లాగా భావించి అన్ని కార్యక్రమాలకు హాజరవుతానని, మనిషి బతికి ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని, అలాగే టిడిపి కార్యకర్తల మంచి చెడులకు మనం బాగున్నప్పుడే సాయం చేయగలమని, కాబట్టి ఇప్పుడు వివాహం చేసుకుంటున్న వారు జీవితకాలం ఆనందంగా జీవిస్తూ, వారి ద్వారా పదిమందికి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఒక పెళ్లి జరిగితే ఎంతోమంది బంధువులు హాజరవుతారని, అందరూ ఆ జంట బాగుండాలని కోరుకుంటారని, వారి కోరికలు నెరవేరాలంటే నూతన దంపతులు అన్యోన్యంగా ఉండాలని, జీవితాంతం సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదిలో 592 తో సత్తా చాటిన పిడికిటి దివ్యశ్రీ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** బుధవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పుల్లంపేట కు చెందిన పిడికిటి దివ్యశ్రీ 592 మార్కులతో సత్తా చాటింది. పుల్లంపేట కు చెందిన పిడికిటి సుధాకర్ నాయుడు కుమార్తె కుమార్తె అయిన దివ్యశ్రీ రాజంపేట లని ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతోంది. ఈ సందర్భంగా దివ్యశ్రీ తండ్రి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ తన కుమార్తె 592 మార్కులు పదవ తరగతి లో సాధించడం చాలా ఆనందంగా ఉందని, ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్యానికి, అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో కూడా మున్ముందు ఉన్నత చదువులను ఇదే స్ఫూర్తితో చదివి అందరికీ ఆదర్శంగా నిలిచేలా తమ కుమార్తెను ముందుండి నడిపిస్తానని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యశ్రీ మాట్లాడుతూ 592 మార్కులు సాధించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా మంచి మార్కులతో మంచిగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకువస్తానని తెలియజేశారు.

# 10వ తరగతి ఫలితాలలో నారాయణ పాఠశాల హవా

**రాజంపేట, మేజర్ న్యూస్:** బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక రాజంపేట పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థి సి. ఆదిత్య శర్మ ( 2523107592) 595 మార్కుల సాధించినట్లు ప్రిన్సిపాల్ గీత తెలిపారు.అలాగేమంచిమార్కులుసాధించిన ప్రతి విద్యార్థికి ప్రిన్సిపాల్ గీత, ఆర్ ఐ మల్లికార్జున, ఏజిఎం శంకర్ రెడ్డి సిబ్బంది అభినందించారు.



# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆగ్రహం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు తెగబడడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఖండించారు.బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన పర్యాటకులపై కాల్పులు జరపడం అత్యంత హేయమైన చర్య అన్నారు.ఈ ఘటనలో ఇప్పటి వరకు సుమారు 30 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోగా,మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు మీడియా ద్వారా తెలుస్తోందన్నారు.ఈ దారుణమైన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి నీచమైన చర్యలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేర న్నారు.ఉగ్రవాద మూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని,వారికి యావత్ భారతదేశం అండగా ఉంటుందని వెల్లడించారు.

# పదో తరగతి ఫలితాల్లో గీతావాణి హైస్కూల్ విద్యార్థుల హవా

– అభినందించిన కరస్పాండెంట్ గీతాల లావణ్య



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం బుధవారం వెలువరించిన పదవ తరగతి ఫలితాలలో పట్టణంలోని గీతావాణి హైస్కూల్ విద్యార్థుల హవా కొనసాగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గీతాల లావణ్య మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకు గాను టి.లక్ష్మీ గణేష్ 574,ఎస్.సానియా భాను 569, బి.శేషాద్రి 567 మార్కులు సాధించారని, అదేవిధంగా 500 పైగా మార్కులు 21 మంది సాధించడం గర్వకారణ మన్నారు. ఇంతటి గొప్ప ఫలితాలు సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి,విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం...

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మోడల్ స్కూల్లో 72 మంది విద్యార్థులకు గాను 69 మంది పాసై 96% హైయెస్ట్ మార్కులు నవీన్ కుమార్ రెడ్డి 589, ఎస్ వహీద్ 575 మార్కులు సాధించారు. ఐకవారిపల్లె హైస్కూల్లో 10 మందికి ముగ్గురు పాసై 30%, హైయెస్ట్ మార్కులు 514, గోపి దిన్నె లో 30 మంది కి19మందిపాసై63.3%,హైయెస్ట్ మార్కులు 558, కన్నెమడుగులో 40 మందికి 25 మంది పాసై 62.5% హైయెస్ట్ మార్కులు 521, కోసువారిపల్లి లో 34 మందికి 30 మంది పాసై 88% హైయెస్ట్ మార్కులు 539, రేణుమాకుల పల్లెలో 15 మందికి 14 మంది పాసై 93% హైయెస్ట్ మార్కులు 495, తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో 54 మందికి 32 మంది పాసై 59% హైయెస్ట్ మార్కులు 575, కస్తూరి బాలికల పాఠశాలలో 35 మందికి 33 మంది పాసై 95% హైయెస్ట్ మార్కులు 551, బిసి వెల్ఫేర్ గురుకులంలో 32 మందికి 29 మంది పాసై 90.63% హైయెస్ట్ మార్కులు 569, ఎస్టి గురుకులంలో 12 మందికి ఐదు మంది పాసై 41% హైయెస్ట్ మార్కులు 456 మార్కులు సాధించారు. ఫలితాల సాధనలో మోడల్ స్కూల్ మరోసారి అగ్రస్థానంలో నిలవడంపై ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అధ్యాపక బృందాన్ని ఎంఈఓలు త్యాగరాజు, సుబ్బరాయుడు, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.





# ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ఒంటిమిట్టలో హిందూ పరివార సంస్థల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో బుధవారం జరిగిన దారుణ ఘటనపై దేశమంతా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అమాయక యాత్రికులపై తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర చింతన కలిగిస్తోంది. ఈ దుశ్చర్యనుఖండిస్తూ, ఒంటిమిట్టలో బుధవారం సాయంత్రం హిందూ పరివారసంస్థలఆధ్వర్యంలోకొవ్వొత్తులర్యాలీ మాడవీధుల కొనసాగింది ఈ ర్యాలీలో ప్రజలు పాల్గొన్నారు. చేతుల్లో కొవ్వొత్తులు, దేశభక్తి నినాదాలు మ్రోగిస్తూ అమరులైన యాత్రికులకు అంజలి ఘటించారు. "పాకిస్తాన్‌డౌన్‌డౌన్","ఉగ్రవాదానికి అంతం చేయాలి. "ముష్కరులను ఉరితీయాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హిందూ పరివార సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, "జమ్ము కాశ్మీర్లో పర్యాటక వృద్ధిని అడ్డుకునేందుకు, భవిష్యత్తులో జరగనున్న అమర్నాథ్ యాత్రను నిలిపివేయాలనే కుట్రపూరిత ప్రయత్నంలో భాగంగా ఈ ఘోరహత్యలు జరుగుతున్నాయి. ఇది దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు" అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ దాడిపై తీవ్రంగా స్పందించి, దోషులకు కఠినమైన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ఘటనపైదేశవ్యాప్తంగా నిరసనల హోరు మొదలైంది. పలు నగరాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహిస్తూ అమరుల కుటుంబాలకు మద్దతు తెలుపుతున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమగ్ర పోరాటం నిర్వహించాలని కోరుతూ ప్రజలు గళమెత్తుతున్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడి పిరికి చర్య : ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

ఉగ్రదాడికి వ్యతిరేఖంగా రాయచోటి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు మంగళ వారం రోజు చేసిన మారణ హోమం ప్రతీ ఒక్కరి హృదయాన్ని కదిలిస్తోంది. ముఖ్యంగా మృతులు, బాధితులను చూసి దేశవ్యాప్తంగా ఉన్న గుండెలన్నీ శోకిస్తున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపుమేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి ల ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో బుధవారం సాయంత్రం ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి కలగాలని వారు మౌనం పాటించారు.క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని వారు భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, మురికి నాటి వెంకట్రామిరెడ్డి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్ , ఇర్ఫాన్, రియాజుర్ రెహమాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు శివశంకర్,నియోజక వర్గ బిసి విభాగపు అధ్యక్షుడు నూర్ అహమ్మద్,బిసి టెలికాం సభ్యుడు అబుజర్,అశోక్ కుమార్, చంద్రశేఖర్, నవాజ్,సోమిరెడ్డి, నవాజ్ క్రిష్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, ఖలీల్, బాబా, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో అభ్యుదయ విద్యార్థుల అద్వితీయ విజయం

– పోటీ పరీక్షల్లో సత్తాచాటేలా విద్యార్థులకు శిక్షణ – ప్రిన్సిపాల్ బి.ప్రసాద్ బాబు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మదనపల్లె పట్టణం పుంగనూరు రోడ్డు నందు గల అభ్యుదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ బి.ప్రసాద్ బాబు హర్షం వ్యక్తం చేశారు.బుధవారం ఆయన పాఠశాలలో విద్యార్థులు ప్రతిభతో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విజయోత్సవ వేడుకలు చేసుకున్నారు.ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అభినందనలు చెప్పారు.అనంతరం అభ్యుదయ పాఠశాల హెచ్.ఎం బి.జ్యోతితో కలసి ప్రిన్సిపాల్ బి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ తమ పాఠశాలలో జోసఫ్ రాజ్ కుమార్ 600కుగాను 591 మార్కులు సాధించి చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు.అదేవిధంగా కావ్యశ్రీ 589,సాయి గిరిధర్ 571,చందన 567,సాయి ఈశ్వర్ 565,సాదిక్ 562 మార్కులు సాధించి పాఠశాల ప్రత్యేకతని చాటి చెప్పారని పేర్కొన్నారు.అభ్యుదయ హైస్కూల్ విద్యార్థులు నవోదయ,సైనిక్ వంటి పోటీ పరీక్షలలోనే కాకుండా రెగ్యులర్ స్కూల్ ఎగ్జామ్స్ నందు కూడ మంచి ప్రతిభ ను చాటుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రణాళికతో విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు.పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు రావడానికి సహకరించిన విద్యార్థుల తల్లి తండ్రులకు, ఉపాధ్యాయబృందానికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సైనిక్,నవోదయ వంటి ప్రవేశ పరీక్షలకు అభ్యుదయ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నామన్నారు.పాఠశాల లో అత్యధిక మార్కులు సాధించిన జోసఫ్ రాజ్ కుమార్ కు మిఠాయిలు తినిపించి పుష్పగుచ్ఛంతో అభినందించారు.

# పదో తరగతి ఫలితాల్లో సెవెన్ హిల్స్ హైస్కూల్ విద్యార్థుల విజయనాదం

– విద్యార్థులతో కలిసి కరెస్పాండెంట్ రఘునాథ్ రెడ్డి సంబరాలు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో సెవెన్ హిల్స్ హైస్కూల్ విద్యార్థులు విజయనాదం మోగించారని కరెస్పాండెంట్ రఘునాథ్ రెడ్డి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి పలితాల్లో మదనపల్లె పట్టణం నిమ్మనపల్లి రోడ్డు నందు గల సెవెన్ హిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులు పట్టణ విద్యార్థులతో పోటీపడి ఉత్తమ నాణ్యమైన ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా 600కుగాను జి.హర్షవర్ధన్ 563 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలవగా అష్ఫక్ అహ్మద్ 549 మార్కులు,విజయ్ కుమార్ 548,తస్నెన్ 545,బి.జెస్వంత్ 541,ఎస్.జాఫర్ సాదిక్ 522,వేలు మురగన్ 515,రూప శ్రీ సాయి 505,మధుప్రియ 503 మార్కులు సాధించారని వెల్లడించారు. అనంతరం వారికి మిఠాయిలు తినిపించి అభినందించారు.ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య,పేద,మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తు ఉత్తమ పలితాలను సాధిస్తు న్నామని పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరంలో విడుదలైన పదవ తరగతి ఫలితాలలో కూడ తమ విద్యార్థులు అగ్రస్థానంలో నిలవడం పట్ల ఆనందంగా ఉందన్నారు. మంచి ఫలితాలు సాధించ డానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.అలాగే పాఠశాలపురోగతికిసంపూర్ణమద్దతుఅందిస్తున్నవిద్యార్థుల తల్లితండ్రులకు కృతజ్ఞతలు చెప్పారు.విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.రానున్న రోజుల్లోను విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తామని వెల్లడించారు.

# రాఘవ రాజు పురంలో చోరీ



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలం లో బుధవారం కాపు పల్లి నందు గిద్దలూరు సుబ్రహ్మణ్యం ఇంట్లో దొంగ తనం జరిగింది. బాధితులు వివరాలు మేరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు ఇంటి బీగాలు, బీరువాను పగలగొట్టి బంగారు నగలు వెండి గొలుసులు పదివేల రూపాయలు నగదు దొంగలించారని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నవీన్ బాబు తెలిపారు.

# మదనపల్లెలో పర్యటించిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న తిరునగరి

- భువనేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఘనస్వాగతం పలికిన శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో వెలసిన శ్రీభువనేశ్వరి ఆలయాన్ని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న తిరునగరి సందర్శించారు.భువనేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజలలో గురువుతోపాటు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.అంతకుముందు శ్రీరామ్ చినబాబు ఆమెకి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా జ్యోత్స్న తిరునగరి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణానికి మదనపల్లె ప్రసిద్ధి గాంచిందన్నారు.భువనేశ్వరి ఆలయం ఎంతో అద్భుతంగా నిర్మించారని కితాబునిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,జనసేన నాయకురాలు దారం అనిత,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,మోడెం శివ కుమార్ మరియు వరప్రసాద్ పసుపులేటి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు బుధవారం పెద్దమండ్యంలోని కామధేను రైతు ఉత్పత్తి దారుల సంస్థని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన శాఖ రైతు సంఘాల ఏర్పాటుకు వాటి అభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తుందని,అలాగే రైతు సంఘం అంటే ఏమిటి,దానిని ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. అలాగే రైతు సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో ఉద్యాన పంటల యాజమాన్యం,పంట మార్పిడి,మినీ నర్సరీ,ఉద్యాన శాఖ నుండి వచ్చే పథకాలు,అలాగే పండ్ల తోటలు పెంపకంపై అవగాహన కల్పించారు. పంటలలో ఎరపంట, సరిహద్దు పంటల గురించి,ఎరువుల వాడకం గురించి,సేంద్రియ వ్యవసాయ గురించి క్లుప్తంగావివరించారు.అలాగేరైతు సేవాకేంద్ర సిబ్బందితో కూడ మండలంలోని పంటల వివరాలు,పండ్ల తోటల పెంపకం గురించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు.ఈకార్యక్రమంలో మండల ఉద్యాన వన శాఖ అధికారి భీమేష్,సీఈఓ, రైతు సేవకేంద్ర సిబ్బంది,బోర్డ్ మెంబెర్స్ రెడ్డెప్ప రెడ్డి,రైతులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియ బలోపేతంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలు కీలకం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు మరియు సూచనలు కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లాలో ఓటర్ల సవరణ 2025, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారములు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముందుగా డిఆర్ఓ మధుసూదనరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. గత సమావేశంలో బిజెపి నాయకులు స్థాయి లోకేష్ మాట్లాడిన ఈవీఎంల ధ్వంసం పై మాట్లాడుతూ ఆ కేసు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దగ్గర విచారణలో ఉందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పులు మరియు చేర్పులు కొన్ని ప్రదేశాలలో అవసరమని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా నూతనంగా జరిగే ఓటర్ల సవరణ - 2025 ప్రక్రియలో భాగంగా మార్పులు మరియు చేర్పులు చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఓటర్ల సవరణ, బి ఎల్ వోలు, వివిధ రకాల ఫారములు, తదితర అంశా లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీల ప్రతినిధులను అడగగా అభ్యంత రాలు ఏమీ లేనట్లుగా వారు తెలిపారు. కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు మరియు మార్పులు కావాలి అనుకుంటే దానికి ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు. ఈవీఎంల గోడౌన్ సందర్శనను రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశం రోజునే జరిగితే బాగుంటుందని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా జిల్లా కలెక్టర్ గారికి సమ్మ తిస్తూ డిఆర్ఓ కు తగిన ఆదేశాలు జారీ చేశారు. సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిఆర్ఓ తో కలిసి ఈవీఎంలు భద్ర పరిచిన గోడౌన్ సందర్శించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్ప రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఉద్యోగ సాధనలో సాంకేతిక నైపుణ్యాలు ఎంతో కీలకం

- మిట్స్ కళాశాలలో ఘనంగా ఐమెక్స్ -2కె25 కార్యక్రమం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ) విభాగం వారు బుధవారం (ఐమెక్స్ -2కె25) జాతీయస్థాయి సాంకేతిక సింపోజియంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి అయిన జి.చరణ్ కుమార్ చౌదరి,ఫౌండర్,వూల్లెమియా ఇన్ఫోసిక్ ప్రైవేట్ లిమిటెడ్,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం అత్యవసరమని,ఈ నైపుణ్యాల ద్వారా వారు భవిష్యత్తులో ఉన్నత విద్య,ఉద్యోగావకాశాల్లో మెరుగైన స్థాయికి చేరుకోవచ్చునన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు,మెషిన్ లెర్నింగ్ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న అవకాశాలను గమనిస్తే,ఉన్నత విద్యను అభ్యసించడం వల్ల విద్యార్థులకు గ్లోబల్ స్థాయిలో అవకాశాలు దక్కే అవకాశం పెరుగుతుందన్నారు.ప్రస్తుత టెక్నాలజీతో పాటు విద్య,వైద్యం,ఆర్థిక మరియు వ్యవసాయ రంగాలలో నిపుణుల అవశ్యకత పెరిగిన నేపథ్యంలో ప్రాథమిక అవగాహనతోపాటు లోతైన పరిజ్ఞానం కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు.తన విద్యార్థి దశలో జరిగిన అనుభవాలను విద్యార్థులతో నెమరువేసుకున్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి,ఉన్నత విద్యలను అభ్యసించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ సింపోజియంలో విస్తృత శ్రేణి సాంకేతిక సెషన్‌లు,పేపర్ ప్రెజెంటేషన్‌లు,ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు మరియు పాల్గొనేవారిలో సృజనాత్మకత ఆవిష్కరణలను ప్రేరేపించడానికి రూపొం దించబడిన ఆకర్షణీయమైన పోటీలను ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతిడాక్టర్ పద్మ,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ సంధ్య, శాయిాజ్ అహమ్మద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 500 పై మార్కులతో 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

- పదో తరగతి ఫలితాలలో రాయవరం విద్యార్థి ప్రభంజనం - మండల వ్యాప్తంగా 88.06% ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధికంగా ఉత్తీర్ణత శాతం - మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సుండుపల్లి మండల విద్యార్థులు ప్రభంజనం సూచించారు. ఎన్నడూ లేని విధంగా 94 మంది విద్యార్థులు 500 పై మార్కులు సాధించగా, రాయవరం ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న షేక్. ఆఫియా 588 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, తిమ్మసముద్రం జడ్ హెచ్ ఎస్ స్కూల్ కు చెందిన బి రామ జగదీష్, పించ హై స్కూల్ కి చెందిన హేళీనిలు 581 మార్కులతో ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోక రాయవరం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని షేక్ వఫా 579 మార్కులతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తెలియజేస్తూ మునుపు ఎన్నడలేని విధంగా సుండుపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రభంజనం సూచిం చారని, 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 94 మంది ఉండడం ఎంతో హర్ష తగ్గ విషయమని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలైన రాయవరం, గుంతరాచపల్లి, గురుకుల పాఠశాలలు వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించాయని, అలాగే ప్రైవేటు విద్యాసంస్థకు చెందిన లిటిల్ పవర్, వశిష్ట,విజేత, పాఠశాలలు కూడా 100%కి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయని తెలిపారు. అలాగే మండల వ్యాప్తంగా 88.6% ఉత్తీర్ణత సాధించామని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు అవలంబిస్తున్న ప్రణాళికలు విద్యార్థుల ఉన్నత స్థాయిని ఎదిగే విధంగా ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్యాభ్యాసం మా ప్రభుత్వ ఉపాధ్యాయులు అందిస్తున్నారని దాని కృషి ఫలితమే పదో తరగతి పరీక్షల్లో సాధించిన విజయాలే నిదర్శనమని తెలియజేశారు. అనంతరం గుంతరాచ పల్లి,పించ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మెరుగైన ప్రదర్శన చేసి ఉన్నత స్థాయి మార్కులు సాధించడంలో కృషి చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, రాయవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నతంగా ప్రతిభ కనపరచడం చూస్తుంటే విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల నిత్యం కృషి వల్లే 86.06% ఉన్న ఉత్తీర్ణత సాధించామని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు.







## 2025 పది పరీక్ష ఫలితాలలో శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం

**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలం స్థానిక శ్రీ నలంద స్కూల్ నందు పి .చంద్రిక - 590 మార్కులు లతో మొదటి స్థానం సాధించగా, కే . కావ్య మరియు ఏ లక్ష్మీ పూజిత లు 589 మార్కులు ల తో ద్వితీయ స్థానం సాధించగా, ఏ వెంకట వర్షిని 584 లతో తృతీయ స్థానం సాధించారు. అలాగే 550 మార్కులు పైబడి సాధించినటువంటి విద్యార్థులు 11 కాగా 500 నుండి 549 మార్కుల మధ్య సాధించినటువంటి విద్యార్థులు. 12 మందిగా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య తెలిపారు. అలాగే శ్రీ నలంద పాఠశాలలో ప్రథమ,మరియు ద్వితీయ స్థానం గెలుపొందిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారిని లు పద్మజ, అరుణ అభినందించారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి తెలియజేశారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందానికి మా విద్యార్థిని తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు

## పాస్ పుస్తకాలు చేస్తానని మోసం చేశారని కేసు నమోదు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జెసి కురవపల్లి చెందిన అన్నారపు నందిని నారాయణకు అదే గ్రామానికి చెందిన పూజారి నాగన్న పాస్ పుస్తకాలు చేయిస్తానని డబ్బు తీసుకొని నకిలీ పుస్తకాలు చేయించారని నారాయణ ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు జెసి కురవపల్లెలో తమకు రెండు పాయింట్ ఐదు సెంట్ల భూమి ఉందని ఆ భూమికి పాస్ పుస్తకాలు చేయిస్తానని తాసిల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న మహిళ భర్త నాగన్న పాస్ పుస్తకాలకు 60 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తమ దగ్గర ఒకసారి 20000 ఒకసారి 30,000 గతంలో తమ దగ్గర రెండు విడతలగా డబ్బులు తీసుకొని నకిలీ పాస్ పుస్తకాలు చేయించి ఎవరికీ చెప్పవద్దని ఆయనకు సూచించారు రెండు సంవత్సరాల తర్వాత ఒక అధికారికి ఆ పుస్తకాలు చూపిస్తే ఈ పాస్ పుస్తకాలునకిలీవని అధికారుల చెప్పడంతోఈ పాస్ పుస్తకాలు నకిలీవని తేలడంతో నాగన్న తమ దగ్గర డబ్బు తీసుకొని నకిలీ పాసు పుస్తకాలు ఇచ్చారు అని సుండుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు ఎస్సై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కూలిన కల్వర్టు..పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండంలోని బురకాయలకోట హైవే నుండి గట్టుకు వెళ్లే రోడ్డులో తిమ్మారెడ్డిగారి పల్లి వద్ద కల్వర్టు బుదవారం ఉదయం కూలిపోయింది. నల్లగుట్టపల్లి, తిమ్మారెడ్డిగారిపల్లి, చిన్నరాజులపల్లి, కొండమల పల్లి, కొత్తపల్లి, కుర్వపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కల్వర్టు మీదుగా ప్రయణిస్తుంటారు. నిత్యం వందల సంఖ్యలో పనుల కోసం, అత్యవసర వైద్య సేవల కోసం జాతీయ రహదారి పైకి రోడ్డుకు వెళ్లేందుకు కూడా ఈ కల్వర్టును వినియోగించేవారు. అటువంటి కల్వర్టు ఒక్కసారిగా కూలిపోవడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. ద్విచక్ర వాహనాలు తప్ప వేరే వాహనాలు వెళ్లే అవకాశం లేకుండా కల్వర్టు కుంగిపోయిందని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మించడంలో నాణ్యత లోపంతో ఈ కల్వర్టు కుప్పకూలుతుందని ప్రమాదాలు జరగక ముందే తగు చర్యలు తీసుకోవాలని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులకు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో ఒక్కసారిగా ఈ కల్వర్టు కూలిపోయింది. ప్రస్తుతం రాకపోకలు నిలిచిపోయాయి. రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి కల్వర్టు కూలిపోతుందని ముందే చెప్పాం. అయినా ఎవరూ పట్టించుకోలేదు. కనీసం రాకపోకలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు, వైద్య సేవలు, దినసరి కూలీలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరు చేసి కల్వర్టు నిర్మాణం వేగవంతం చేయాలని..బిజెపి నాయకులు మంగరాజు, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఫజులు, రమేష్ రాజు తెలిపారు.

